ఆగని ఇసుక దందా!

- అర్ధరాత్రి జోరుగా అక్రమ రవాణా
- పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్న వాహనాలు

కోరుట్ల పట్టణంలో అర్ధరాత్రి ఇసుక లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ (ఫైల్)

మెట్‌పల్లి, జనవరి 4: వినియోగదారులు తమ అవసరాల కోసం నిర్ణీత రుసుం చెల్లించి ఇసుకను తీసుకెళ్లేందుకు ప్రభుత్వం రీచ్‌లను ఏర్పాటు చేసినా అక్రమ దందా ఆగడం లేదు. ఇసుకాసురులు తమ అక్రమ వ్యాపారం కొనసాగిస్తూనే ఉన్నారు. అర్ధ రాత్రి అక్రమంగా ఇసుకను చేరాల్సిన చోటుకు చేరవేస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు. మెట్‌పల్లి, కోరుట్ల రెవెన్యూ డివిజన్ల పరిధిలో కొంత కాలంగా ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. గోదావరి నది, వాగుల్లో దొరికే ఇసుకను తోడేస్తున్నారు. మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని కోమటికొం డాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, వేము లకుర్తి, యామాపూర్, ఫకీర్‌కొండాపూర్, మల్లాపూర్ మండలం ఓబులాపూర్, సంగెం శ్రీరాంపూర్, పాత, కొత్తదాంరాజ్‌పల్లి, వాల్గొండ, వీవీరావుపేట గ్రామాల శివారు మీదుగా గోదావరి నది విస్తరించి ఉంది. అదే విధంగా మెట్‌పల్లి, మల్లాపూర్, కోరుట్ల, కథలాపూర్ మండలాల్లో ఆత్మ కూర్, ఆత్మనగర్, కొండ్రికర్ల, కోనరావుపేట, చౌలమద్ది, ఆరపేట, చింతలపేట, యూసు ఫ్‌నగర్, చిట్టాపూర్, ధర్మారం, సాతారం, రేగుంట, మాదాపూర్, కల్లూర్, పైడిమ డుగు, సిరికొండ, నాగులపేట, సంగెం, తక్క ళ్లపల్లి, బొమ్మెన, తదితర గ్రామాల శివా రును ఆనుకొని వాగులున్నాయి. వానకా లంలో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద నీటితో వాగులు, అదే విధంగా గోదావరినది పొంగిపొర్లుతాయి. వరద నీటితో ఎగువ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ఇసుక మేటలు పెట్టడం జరుగుతుంది. ఇటీవల నీటి ప్రవాహం తగ్గిపోవడం, ఇసుక మేటలు ఎక్కడికక్కడ తేలడంతో ఇసుక అక్రమా ర్కుల కన్ను పడుతున్నది. ఇసుకను దోచేసి సొమ్ము చేసుకునే పనిలో పడ్డారు. ఇదే క్రమంలో వివిధ గ్రామాలకు చెందిన వీడీ సీలు సైతం అభివృద్ధి పేరిట నిధుల సమీక రణ కోసం ఇసుక తీయడానికి వేలం పాట నిర్వహిస్తున్నాయి. వేలం పాట ద్వారా వచ్చే ఆదాయం అటు వీడీసీలకు, మరో వైపు సంబంధిత కొందరు అధికారు లకు అదనపు ఆదాయ వన రుగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేలం పాటతో ఇసుక అక్రమ తవ్వకా లకు మరింతగా ప్రోత్సాహం ఇచ్చినట్లవుతున్నది అక్రమా ర్కులకు. ప్రధానంగా మెట్‌పల్లి మండలం ఆత్మనగర్, ఆత్మ కూర్, కోరుట్ల మండలం నాగు లపేట, సంగెం, పైడిమడుగు, కథలాపూర్ మండలం తక్కళ్లపల్లి, బొమ్మెన, సిరికొండ, మల్లాపూర్ మండలం సాతారం, రేగుంట శివారులోని వాగులు, కోమటికొండాపూర్, వీవీరావుపేట శివారులోని గోదావరినది నుంచి ఇసుక తీత, అక్రమ రవాణా జోరుగా సాగుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇటీవల కొంతమంది అధికారుల అండతో తక్కళ్లపల్లి, బొమ్మెన, సిరికొండ, నాగుల పేట, తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున లారీలు, ట్రాక్టర్లలో ఇసుక అక్రమ జరుగు తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో కలెక్టర్ ఆదేశాలతో నాగులపేట, తక్కళ్లపల్లి, బొమ్మెన వాగుల వద్ద అధికారుల బృందాలు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తక్కళ్లపల్లి వాగులో వారం క్రితం 117 ట్రాక్టర్ల ఇసుక డంపును అధికా రులు సీజ్ చేశారు. ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను పట్టుకున్నారు. అదే విధంగా కోరుట్ల మండలం నాగులపేట శివారులోని వాగు సమీపంలో డంపు చేసిన కొన్ని వందల ట్రాక్టర్ల ఇసుకను సీజ్‌చేసిన విషయం తెలిసిందే. ఇసుక అక్రమ తవ్వకం, రవాణాను అరికట్టేందుకు కొద్ది రోజుల కిందట కలెక్టర్ ఆదేశాలతో రీచ్‌లను ఏర్పాటు చేశారు. మెట్‌పల్లి మండలం ఆత్మ కూర్, కథలాపూర్ మండలం సిరికొండ, మల్లాపూర్ మండలం సాతారం, కోరుట్ల మండలం పైడిమడుగు శివారులోని వాగుల్లో ఇసుక రీచ్‌లను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా అనుమతిచ్చిన విషయం తెలి సిందే. ప్రైవేట్‌కు సంబంధించి ఇంటి నిర్మాణం, ఇతరాత్ర భవన నిర్మాణాలకు ఇసుక అవసరమైన వినియోగదారులు ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ. 800 డీడీ చెల్లించి, స్థానిక తహసీల్ కార్యాలయంలో ట్రాక్టర్‌కు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, డ్రైవర్ లైసెన్స్ సమర్పించి కూపన్లు పొందాలి. అదే విధంగా ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటలలోపు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రీచ్‌ల నుంచి ఇసుకను రవాణా చేసుకోవాలి. కానీ, అవేమి పట్ట కుండా ఇసుకాసురులు అధికారుల కళ్లు గప్పి, చడీచప్పుడు లేకుండా అర్ధరాత్రి పూట తమ అక్రమ దందాను సాగిస్తున్నారు. ఈ నెల 3న మెట్‌పల్లి ప్రాంతంలో పోలీ సులు నిర్వహించిన తనిఖీల్లో ఇసుక అక్ర మంగా తరలిస్తున్న టిప్పర్‌తో పాటు ఆత్మన గర్ శివారులోని వాగులో ఇసుక తీత, వాహనాల్లో లోడ్ చేసేందుకు వినియోగి స్తున్న ఎక్స్‌కవేటర్ పట్టుకోవడం గమనార్హం. ఇసుక రీచ్‌లపై, ఇసుక లభ్యత కలిగిన వాగు లపై సంబంధిత అధికారుల నిఘా లేకపో వడం వల్లే ఇసుకాసురుల ఆగడాలకు అడ్డూ అదుపులేకుండా పోతుందనే విమర్శలు విని పిస్తున్నాయి.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

వాగులు, గోదా వరినది నుంచి ఇసుకను అక్ర మంగా తరలిస్తే చర్యలు తప్పవు. ప్రభుత్వం అనుమ తించిన రీచ్‌ల నుంచి మాత్రమే ఇసు కను తీసుకెళ్లాలి. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్, మల్లాపూర్ మండలం సాతారం శివారులోని వాగుల్లో రీచ్ లను ఏర్పాటు చేశాం. ప్రతి రీచ్‌కు సంబంధిత తహసీల్ కార్యాలయంలో ఎస్ఆర్‌వో (స్యాండ్ రీచ్ అధికారి) ఉంటారు. ఇంటి నిర్మాణం కోసం గ్రామాల్లో అయితే పంచాయతీ కార్య దర్శి, మున్సిపల్ పరిధిలో అయితే కమి షనర్ నుంచి ఇంటి అనుమతి పత్రం, నిర్మాణానికి సరిపడా ఇసుక వివరా లతో కూడిన ధృవీకరణ పత్రం తీసుకో వాలి. కలెక్టర్ పేరిట ఒక్కో ట్రాక్టర్ టిప్పుకు రూ. 800 చొప్పున డీడీ తీయాలి. డీడీతో పాటు సంబంధిత పత్రాలను తహసీల్ కార్యాలయంలో సమర్పించి కూపన్లు పొందాలి. అను మతించిన రీచ్‌ల నుంచి ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటలలోపు ఇసుకను తీసుకెళ్లాలి. ప్రభుత్వ భవన నిర్మాణాలు, ఇతరాత్ర నిర్మాణాలకు సంబంధించి ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ. 660 చొప్పున రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం గుర్తించిన రీచ్ లలో మాత్రమే ఇసుక తవ్వకం, తర లింపునకు అనుమతి ఉంది.

- శ్రీనివాస్, ఆర్డీవో, మెట్‌పల్లి

కేటీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి కొప్పుల

కేటీఆర్‌కు మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి కొప్పుల

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఇక్కడ మాజీ ఎంపీ వినోద్‌కు మార్, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, పుట్ట మధు, సుంకె రవిశంకర్ ఉన్నారు.

-ధర్మపురి, జనవరి 4

తల్లిదండ్రుల పోషణను విస్మరిస్తే చర్యలు

- మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్
- వయోవృద్ధుల ఫిర్యాదులపై విచారణ
- సొంత ఖర్చులతో బాధితులు, సహాయకులకు భోజనం

మెట్‌పల్లి: ఆర్డీవో శ్రీనివాస్‌కు సమస్యను విన్నవిస్తున్న వృద్ధుడు చంద్రశేఖర్

మెట్‌పల్లి, జనవరి 4: వయోవృద్ధులైన తల్లిదండ్రు లను పోషించకపోతే సంబంధిత వారసులపై చట్టపర మైన చర్యలు తప్పవని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాల యంలో శనివారం వయోవృద్ధులు ఇచ్చిన ఫిర్యాదు లను ఆర్డీవో విచారించారు. ఫిర్యాదుదారులతో పాటు పోషణను, సంరక్షణ బాధ్యతలు విస్మరిస్తున్న వార సుల వాదనలు విని, కౌన్సెలింగ్ ఇచ్చారు. నాలుగు ఫిర్యాదులు రాగా, వాటిలో మూడు ఫిర్యాదులను పరిష్కరించి తీర్పుచెప్పారు. మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన గట్ల చంద్రశేఖర్ అనే వృద్ధుడు పోషణ కోసం ఇద్దరు కొడుకులపై ఫిర్యాదు చేయగా, ఇరు వాదనలు విన్న తర్వాత ప్రతి నెల రూ. 2 వేల చొప్పున ఇద్దరు కొడుకులు భత్యం ఇవ్వాలని ప్రిసైడింగ్ అధికారిగా ఆర్డీవో తీర్పునిచ్చారు. అదే విధంగా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్‌కు చెందిన బండి లింగాగౌడ్ అనే వృద్ధుడికి ప్రతి నెలా రూ. 2 వేల చొప్పున ఇద్దరు కొడుకులు భత్యం చెల్లించాలని తీర్పు చెప్పారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఎర్ర బొడ్ల భూమయ్యకు ముగ్గురు కొడుకులు ఉండగా ఒక్కో కొడుకు రూ. 3 వేల చొప్పున ప్రతి నెలా పోషణ కోసం ఇవ్వాలని ఆదేశించారు. పోషణ కోసం ఇచ్చిన తీర్పులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రిసై డింగ్ అధికారి స్పష్టం చేశారు. కోరుట్ల పట్టణానికి చెందిన ఆడెపు భూదేవి అనే వృద్ధురాలికి ఒక కొడుకు, నలుగురు కూతుళ్లు సంతానం. అయితే ఇద్దరు కూతుళ్లు మృతిచెందగా, కొడుకు చిన్నప్పటి నుంచి తల్లికి దూరమై ఎక్కడ ఉంటున్నాడో తెలి యదు. ఇద్దరు కూతుళ్లు ఉండగా ఒక కూతురు వేము లకుర్తిలో ఉంటున్నది. భూదేవికి నిలువ నీడ లేకపో వడంతో కొద్ది రోజులుగా వేములకుర్తిలో ఉండే కూతురు వద్దకు వెళ్లి అక్కడే ఉంటున్నది. కాగా, తన పరిస్థితి బాగోలేదని, మిగతా తోబుట్టువులున్నా పట్టించుకోవడం లేదని, ఆమె భారం ఇక తాను మోయలేనని తల్లిని తోడ్కొని కూతురు శారద ఆర్డీవో వద్దకు వచ్చి గోడును వెళ్లబోసుకుంది. మిగతా వారు సులకు నోటీసులు జారీ చేసి ఈ నెల 9న కేసును విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తానని ఆర్డీవో హామీ ఇచ్చారు. కాగా, న్యాయం కోసం కార్యాలయా నికి ప్రతి శనివారం వచ్చే వృద్ధులు, వారి వెంట వచ్చే సహాయకులకు ఆర్డీవో తన సొంత ఖర్చుతో భోజనం పెట్టి పంపిస్తుండడం విశేషం.

జగిత్యాలలో..

జగిత్యాల, జనవరి 4: పట్టణంలోని ఆర్డీవో చాంబ ర్‌లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద నమోదైన కేసుల్లో కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజర య్యారు. విచారణలో గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన మహ్మద్ ఆల్కమ్మద్, బుగ్గారం గ్రామానికి చెందిన కళ్లెం చిన్నన్న, జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌కు చెందిన హన్మాండ్ల కళా వతి ఫిర్యాదులపై వారి కొడుకులు, కూతుళ్లు, కోడ ళ్లను ఆర్డీవో విచారించారు. ఫిర్యాదుదారుల తరపున సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు హరి అశో క్‌కుమార్ తన వాదనలు ఆర్డీవోకు వినిపించారు. కొడుకులు, కోడళ్లకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. ఈ విచారణలో ఆర్డీవో కార్యాలయ ఏవో తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా సభ్యులు ప్రకాశ్ రావు, విశ్వనాథం, సీనియర్ సహా యకురాలు పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

రాయికల్, జనవరి 4: రామాజీపేట వెలమ సంక్షేమ మండలి సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను శనివారం కలిశారు. గ్రామంలో వెలమ సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ రావు, రామాజీపేట సంఘం అధ్యక్షుడు రాజేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి హరీశ్ రావు, ఉపాధ్యక్షుడు వినోద్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు, ఉప కార్య దర్శి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, లక్ష్మణరావు, తదితరులున్నారు.

బైలా నిబంధనలపై శిక్షణ

జగిత్యాల రూరల్, జనవరి 4: జగిత్యాల మండల సమాఖ్య సమావేశ మందిరంలో శనివారం గ్రామ, మండల సంఘాల సభ్యులకు బైలా నిబం ధనలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల, గ్రామ మహిళా సమా ఖ్యల సర్వసభ్య సమావేశాల నిర్వహణ, బైలాలో మార్పులు, చేర్పులు, నాయకత్వ లక్షణాలు, మార్పిడి, తదితర అంశాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ చరణ్ దాస్, శ్రీనిధి ఆర్ఎం రాంనారాయణ, ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారాం, సాగర్, రవీందర్, మరియా, జగిత్యాల రూరల్, అర్బన్ మండల సమాఖ్య అధ్యక్షులు, వీవో అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

జగిత్యాల, జనవరి 4: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ, రవాణా శాఖ, పోలీస్, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రతా వారో త్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బీఎస్ లత పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోలు

జగిత్యాల టౌన్, జనవరి 4: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్‌రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు సాహెబ్‌బాబు, రవిచంద్ర, రాజేందర్, రవికుమార్, రాజేశం, మమత, శైలజ, విజయలక్ష్మి, సుగుణా కర్, మధుకర్, ప్రమోద్, శరత్, వెంకటపవన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి

జగిత్యాల టౌన్, జనవరి 4: జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజన్స్ అసో సియేషన్ కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, నాయకులు వెల్ముల ప్రకాశ్‌రావు, హన్మంతరెడ్డి, ఎండీ యాకూబ్, పూసాల అశోక్‌రావు, సయ్యద్ యూసుఫ్, ఎండీ ఇక్బాల్, యాకూబ్, హుస్సేన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పీడీని అభినందించిన డీఈవో

జగిత్యాల టౌన్, జనవరి 4: పట్టణంలోని జిల్లా విద్యాధికారి కార్యాల యంలో ఖోఖో వరల్డ్ కప్ 2024-25 ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియ ల్‌గా ఎంపికైన సారంగాపూర్ గవర్నమెంట్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ రవిని జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆ ర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరావు, అమర్నాథ్ రెడ్డి, పీడీ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సతీశ్, గోపీ పాల్గొన్నారు.

వడ్డెర యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శంకర్‌రాజు

శంకర్‌రాజుకు నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు

ధర్మపురి, జనవరి 4: తెలంగాణ వడ్డెర యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ధర్మపురికి చెందిన ఒల్లెపు శంకర్‌రాజు నియామకమ య్యారు. శనివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వడ్డెర యువజన సంఘం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐలమల్లు వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ధర్మపురికి చెందిన శంకర్‌రాజును నియమిస్తూ నియా మక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్‌రాజు మాట్లాడుతూ, వడ్డెర యువజన సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కాగా, శంకర్‌రాజును పలువురు నాయకులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్/కథలాపూర్, జనవరి 4: జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి లోని మోడల్ స్కూల్, కథలాపూర్ మోడల్ స్కూల్‌లో 2025-26 సంవత్సరానికి గానూ 6వ తరగతిలో వంద సీట్లు, 7 నుంచి పదో తరగతి వరకు మిగిలిన సీట్లలో ప్రవేశా నికి ఈనెల 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాళ్లు సరితాదేవి, మార్గం అనిత శని వారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ. 125, ఇతరులు రూ. 200 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 13న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతిలో మిగిలిన సీట్ల కోసం ఏప్రిల్ 13న మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 3 నుంచి ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలి పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు పాఠశాలలో దరఖాస్తు కాపీలతో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ ప్రతులు అందజేసి పేరు నమోదు చేసుకోవా లని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కోరుట్ల, జనవరి 4: నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బీఎన్ రావు పేర్కొన్నారు. పట్ట ణంలోని ప్రభుత్వ విశ్రాంత భవనంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నదని, ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైంద న్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతుగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ అనూప్‌రావు, విద్యా సాగర్‌రెడ్డి, మహదేవ్, మాజీ జడ్పీటీసీ భూమయ్య పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కోరుట్ల, జనవరి 4: సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరి ష్కరించాలని సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో శనివారం జరి గిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావే శంలో నాయకులు సురేశ్, విశ్వనాథం, భూమయ్య, మౌలానా, ముక్రం, ఉస్మాన్, అక్రమ్ పాషా, సమీర్, శాంత, రాములు, రాధ, మహేశ్, కిరణ్, దశరథం, హనుమంతు, భూమారెడ్డి, రాంబాబు, గణేశ్, మనో హర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయ ఈవో బాధ్యతల స్వీకరణ

మల్యాల, జనవరి 4: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ ఈవోగా వినోద్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించడంతో శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్, హరిహరనాథ్, సునీల్, తది తరులు పాల్గొన్నారు. కాగా, కొండగట్టు అంజన్న ఆలయ పూర్తి స్థాయి ఈవోగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావును నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆలయాల్లో చోరీ

జగిత్యాల రూరల్, జనవరి 4: హనుమాజీపేటలోని పెద్దమ్మ ఆలయం, పొలాసలోని సమ్మక్క-సారలమ్మ ఆలయాల్లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. సమ్మక్క ఆలయంలో రూ. 20 వేలు, పెద్దమ్మ ఆల యంలో రూ. 50వేల విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారు. అలాగే, ధరూర్ శివారులోని వైన్స్‌లో దొంగలు పడి కౌంటర్‌లోని రూ. 30 వేల నగదుతో పాటు చిల్లరపైసలు ఎత్తుకెళ్లినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. శనివారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ తెలిపారు.

జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా మహేశ్

కథలాపూర్, జనవరి 4: అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా కథలాపూర్ మండలం దూలూర్ గ్రామా నికి చెందిన కుంభం మహేశ్ యాదవ్ నియమితులయ్యారు. హైదరాబా ద్‌లో శనివారం జరిగిన రాష్ట్ర సమావేశాల్లో మహేశ్ యాదవ్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

విద్యార్థుల ప్రతిభ

రాయికల్/కథలాపూర్, జనవరి 4: జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీల్లో రాయికల్ మండలం భూపతిపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి బొడ్డుపల్లి రక్షిత, కథలాపూర్ మండలం భూషణరావుపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థి హేమశ్రీ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపా ధ్యాయులు ఉమ్మెంతల వెంకటరమణి, రాజయ్య తెలిపారు. విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

జగిత్యాల, జనవరి 4: పెన్షనర్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొ న్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయనను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ముద్రించిన డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు హన్మంతరెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు, నాయకులు ఎండీ ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, జగిత్యాల, ధర్మపురి, మల్యాల, కోరుట్ల యూనిట్ అధ్యక్షులు రాజేశ్వర్, గంగాధర్, ఎండీ యాకూబ్, పబ్బా శివానందం, యాకూబ్ హుస్సేన్, సత్యనారాయణ, ఎండీ జాఫర్, కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు. అలాగే, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆవి ష్కరించారు. సంఘానికి స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజే శారు. ఈ